క్లుప్తంగా

మంత్రిని సన్మానించిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు



మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములునాయక్

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను ఆదివారం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ ఘనంగా సన్మానించారు. తనకు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

దొనకొండ: కార్యకర్తలు సమష్టిగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం దొనకొండలో నాయకులు, కార్యకర్తలో ఆయన సమావేశమై మాట్లాడారు. అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, కందుల నారపురెడ్డి, గుంటు పోలయ్య, సర్పంచ్‌లు కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్, మిండాల నాగయ్య, ఎంపీటీసీ గుంటు అజయ్, బండారు రాజు, వైస్ సర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

తిరునాళ్లను ప్రశాంతంగా నిర్వహిస్తాం



దర్శి: పట్టణంలోని శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లను ప్రశాంతంగా నిర్వహిస్తామని దర్శి డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి అన్నారు. ఈ నెల 14వ తేదీన దర్శి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. సీఐ జె. రామకోటయ్య, ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు



అమ్మవారికి మొక్కులు తీర్చుతున్న భక్తులు

కురిచేడు: మండలంలో పలుచోట్ల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ నిదానంపాటి లక్ష్మి అమ్మవారి ఉత్సవాలను స్థానిక కాలువ కట్ట, రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గ్రామోత్సవం జరిపించారు. ఆవులమంద, పడమర నాయుడుపాలెం, కల్లూరు గ్రామాల కూడలిలో కొండపై వేంచేసి వున్న శ్రీ బొల్లికొండరాయుడు తిరునాళ్ల నిర్వహించారు.

పేద యువతులకు ఉప సర్పంచ్ ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఉప సర్పంచ్

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ పరిధిలో త్వరలో వివాహం చేసుకోనున్న ఇద్దరు పేద యువతులకు ఉప సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు దూదేకుల రసూల్ రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి సమక్షంలో నగదు అందజేశారు. తాను ఉప సర్పంచ్‌గా ఉన్నంత కాలం ఈ సాయం కొనసాగుతుందని చెప్పారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు.

గుంటి గంగా భవానికి విశేష పూజలు

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

- సీఎం జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి

దర్శి: ప్రజాభిమానం పొందడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావమై 12 ఏళ్ల నిండి 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన అద్భుతంగా ఉందంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ 13 ఏళ్ళలో వైఎస్సార్ సీపీ తిరుగులేని పార్టీగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేశారన్నారు. ఆనాటి రాజన్న పాలన అందిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అంతకు మించి సుపరి పాలన అందిస్తూ ప్రజాభిమానం సంపాదించారని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 98 శాతం హామీలు అమలు పరిచిన ఒకే ఒక్క సీఎం గా భారత దేశంలో జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు. మండల పార్టీ కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, ముండ్లమూరు ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, కౌన్సిలర్‌లు వీసీరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు దారం వాసుదేవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నారపురెడ్డి, కరుణానిధి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కొమరోలులో..

కొమరోలు: వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ వేడుకలను కొమరోలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి ఎంపీపీ అమూల్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, సి.హెచ్.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఏలూరి రమణయ్య, గర్రె శేషు, మోహన్‌రెడ్డి, ఖాజామియా పాల్గొన్నారు.

కురిచేడు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి ఆదివారం కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రజా రంజకమైన పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి సాగిస్తున్నారన్నారు. ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య, కోలా సంతోష్‌కుమార్, గోగులముడి లింగారెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, పత్తి సుబ్బయ్య, మేరువ పెద్దిరెడ్డి, అంకె కృష్ణ, దాసరి రమేష్, వడ్డె రమేష్, కొలూరి నర్సింహులు, వెలుతుర్ల ఏడుకొండలు రెడ్డి, నుసుం వెంకటరెడ్డి, నుసుం ఎల్లారెడ్డి, నల్లపు బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల మధ్య భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు డీ ఖాజామీయా, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కుంపటి సురేష్, దగ్గుపాటి బాలరంగయ్య, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణ్, బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యదర్శి టీవీఎస్‌పీ శర్మ, నాయకులు బుద్దుల ప్రేమానంద్, పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, మద్దుల చిరంజీవిరెడ్డి, వార్డ్ మెంబర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శివసదనం అతిథి గృహంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్యతోపాటు నాయకులు గుమ్మా యల్లేష్, యక్కంటి మల్లారెడ్డి, పరుచూరి శీతారామయ్య, వెన్నా వెంకిరెడ్డి, అల్లు రమణారెడ్డి, పల్లా మల్లికార్జున, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మార్కాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

పుల్లలచెరువు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను పార్టీ మండల అధ్యక్షులు రెంటపల్లి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మందా లాజర్, జెడ్పీటీసీ వాగ్యానాయక్, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు రవణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోటిరెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీటీసీ రాములు, ఎంఎల్ఓ వాసు, నాయకులు పోలిరెడ్డి, ప్రసాద్, కాశయ్య తదితరలు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, కో కన్వీనర్ యల్లారెడ్డి, పార్టీ నాయకులు నక్కా చిన్నత్రిపురారెడ్డి, వెంకటరెడ్డి, గుప్తా, శ్రీను, గృహసారథులు పాల్గొన్నారు.



త్రిపురాంతకంలో..

గిద్దలూరులో..

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డి కుమారుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, నాయకులు పల్లె సుధాకర్ రెడ్డి, మానం రమణారెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, క్రిష్టారెడ్డి, ఓబులరావు, తదతరులు పాల్గొన్నారు.

పేదలకు అండ.. వైఎస్సార్ సీపీ జెండా

మార్కాపురం: పేదలకు అండగా వైఎస్సార్ సీపీ జెండా ఉంటుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక పూల సుబ్బయ్య కాలనీలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ ఎదుర్కోనన్ని సవాళ్లు, దాడులను ఎదుర్కొని, ప్రజల పక్షాన పోరాడిన పార్టీ వైఎస్సార్ సీపీ అని పేర్కొన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. అనంతరం నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మీర్జా షంషీర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు కొత్త కృష్ణ, దొడ్డా భాగ్యలక్ష్మి, రంగలక్ష్మమ్మ, వనజాక్షి, వెంకటరెడ్డి, సిరాజ్, శ్రీనివాసులు, బాబి, ఉస్మాన్, హుస్సేన్, మౌలాలి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

➤ వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో దరిమడుగు, బొందలపాడు సర్పంచ్‌లు బట్టగిరి గోపి, తుమ్మా వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆవిష్కరించారు. కేక్ కటింగ్ అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, మండల పార్టీ మాజీ కన్వీనర్ జి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కె నరసింహరావు, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జూపల్లి ఏడుకొండలు, పట్టణ బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాసరావు, మల్లాపురం నరసింహులు, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి బ్రహ్మారెడ్డి, యర్రం వెంకటరెడ్డి, గూడూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

దివ్యాంగుల అధ్వర్యంలో..

జిల్లా దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పొదిలి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పొదిలి మండల దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు డి.ఆంజనేయులు, బత్తిన వెంకట నరసింహరావు, బాలచంద్రుడు, ఆంజనేయులు, శ్రీను, అనిల్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని తర్లుపాడులోని పార్టీ కార్యాలయంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మురారి, సర్పంచ్‌లు పి.వరాలు, పెద్ద మస్తాన్, రమణారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, గంట వెంకటరెడ్డి, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, ఎంపీటీసీలు రమేష్‌రెడ్డి, అంకమ్మ, సచివాలయాల కన్వీనర్ కె.రామాంజనేయరెడ్డి, నాయకులు కె.రామకృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, శేషయ్య, మల్లారెడ్డి, ఏసురత్నం, హరి, ఇంద్రా తదితరులు పాల్గొన్నారు.



కురిచేడు: శుభాకాంక్షలు తెలుపుతుంటున్న నాయకులు



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ కామూరి అమూల్య



బేస్తవారిపేటలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ ఓసూరారెడ్డి



పుల్లల చెరువులో..



కేక్ కట్ చేస్తున్న నాయకులు

నేడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



కొనకనమిట్లలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్



ముండ్లమూరులో బూత్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్



కంభం పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్సై

గిద్దలూరు రూరల్: సోమవారం నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారులు సర్వం సిద్ధం చేశారు. గిద్దలూరు మండల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లు 3218 ఓటర్లు, టీచర్లు 377 ఓటర్లకు గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు కేంద్రాల్లో ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కంభం మండల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 2043, టీచరు ఓటర్లు 256 మందికిగాను మూడు కేంద్రాలు, అర్ధవీడు మండలం పరిధిలో 860 ఓటర్లు, టీచర్లు 44 మంది ఓటర్లుకు గాను నాలుగు కేంద్రాలు, కొమరోలు మండలం పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 903 ఓటర్లు, టీచర్లు 49 ఓటర్లకు గాను రెండు కేంద్రాలు, రాచర్ల మండలం పరిధిలో గ్రాడ్యుయేట్ 956 ఓటర్లు, టీచర్లు 84 ఓటర్లకు గాను రెండు కేంద్రాలు, బేస్తవారిపేట మండల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 1350, టీచర్లు 93 ఓటర్లకుగాను మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గం మొత్తంలో గ్రాడ్యుయేటర్లు 9330, టీచర్లు 903 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

కంభం: సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. మండలంలో 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు కేంద్రాలు, తురిమెళ్లలో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1790 మంది పట్టభద్రులు, 256 మంది ఉపాధ్యాయులు, తురిమెళ్ల కళాశాలలో 253 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారులు పోలింగ్ బాక్సులు, సామగ్రిని కేంద్రాలకు చేర్చారు.

అర్థవీడులో...

అర్థవీడు మండలంలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అర్థవీడులో 380 మంది పట్టభద్రులు, 44 మంది ఉపాధ్యాయులు, నాగులవరంలో 227 మంది పట్టభద్రులు, రంగాపురంలో 213 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బందోబస్తులో స్థానిక పోలీసులతో పాటు ఏఆర్ సిబ్బంది పాల్గొననున్నారు.

కొమరోలు: చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా తహసీల్దార్ రమాదేవి తెలిపారు. మొత్తం 952 ఓటర్లు ఉండగా పట్టభద్రుల ఓట్లు 903, ఉపాధ్యాయ ఓట్లు 49 ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామని, కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులను తీసుకుని వచ్చి ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య వినియోగించుకోవచ్చన్నారు.

ఎన్నకల ఏర్పాట్లు పరిశీలన

దర్శి టౌన్: తూర్పు రాయలసీమ పట్ట భద్రలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం అయింది. దర్శి నియోజక వర్గంలో 6868 మంది గ్యాడ్యుయేట్ ఓటర్లు, 425 మంది టీచర్ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

దర్శి: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికలకు ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. దర్శి ప్రభుత్వ ఉన్నపాఠశాల, జూనియర్ కళాశాలలో మొత్తం నాలుగు బూత్‌లు ఏర్పాటు చేశారు. అందులో మూడు పట్టభద్రులు ఓట్లు వేసేందుకు కేటాయించగా ఒక బూత్ ఉపాధ్యాయ ఓటర్లు ఓట్లు వేసేందుకు కేటాయించారు. ఒక ఎస్సై 20 మంది సిబ్బందితో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

తాళ్లూరు: స్థానిక వీకే ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం పోలింగ్ బూత్‌లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఎస్. ఓ వెంకట సుబ్బయ్య, ఎస్సై ప్రేమ్ కుమార్, వీఆర్‌ఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను తహసీల్దార్ ఉషారాణి ఆదివారం ఎస్ఐ సంపత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో మూడు బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా తమ ఓటు నిర్భయంగా ఓటు వినియోగించుకోవచ్చన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

కొనకనమిట్ల: ఎమ్మెల్సీ ఎన్నికల నియమావలిని పటిష్టంగా అమలు చేయిలని కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. ఆదివారం ఆయన కొనకనమిట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలో ఓట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలపై ఎంపీడీఓ జనార్దన్‌తో చర్చించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

పొదిలిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఆదివారం దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తనిఖీ చేశారు. క్యూలైన్లు, బారికేడ్లను పరిశీలించారు. ముందుగా పొదిలి పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సీఐ సుధాకర్, ఎస్సై మలికార్జునరావు ఉన్నారు.

మార్కాపురంలో భారీ బందోబస్తు

మార్కాపురం: ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ బీమా నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మార్కాపురంలో 9 పోలింగ్ బూత్‌ల వద్ద తనతోపాటు ముగ్గురు ఎస్సైలు, 61 మంది సివిల్ పోలీసులు, 10 మంది ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. పోలింగ్ ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు.

ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావాలి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దిశానిర్దేశం చేశారు. ఆదివారం పొదిలిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాను వార్డుల వారీగా విభజించుకుని ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చైతన్యపరచాలన్నారు. ఉపాధ్యాయలకు 21వ నంబరు పోలింగ్ కేంద్రం, పట్టభద్రులకు 34, 35, 36 పోలింగ్ కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. దూర ప్రాంతంలో ఉన్న ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్‌బేగం, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, బ్రహ్మారెడ్డి, వినోద్, జాకీర్, కె.నరసింహరావు, పులిగొర్ల శ్రీనివాసులు, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, కొదండరామిరెడ్డి, నారాయణరెడ్డి, యర్రం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

విద్యపై అవగాహన సదస్సు

తాళ్లూరు: నాగంబొట్ల పాలెంలో అమెరికన్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం విద్య అవగాహన సదస్సు నిర్వహించారు. అక్షరాస్యతను పెంచటానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని వక్తలన్నారు. సర్పంచ్ చిమటా సుబ్బారావు, పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్‌లు పులి వెంకటేశ్వర రెడ్డి, పులి శిరీషా, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, పాఠశాల ఇన్‌చార్జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వభారతి వార్షికోత్సవం

దొనకొండ: విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు విని మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తెలిపారు. స్థానిక అడ్డ రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన విశ్వభారతి విద్యాలయం 6వ వార్షికోత్సవం కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి అధ్యక్షతన శనివారం రాత్రి జరిగింది. డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. దొనకొండ మారుమూల ప్రాంతంలో ఇలాంటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి బోధన, క్రమశిక్షణ అందించిన కరస్పాండెంట్ రామిరెడ్డిని డీఎస్పీ అభినందించారు. ఎంఈఓ సాంబశివరావు మాట్లాడుతూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల చదువు పెరిగేలా చూడాలని, స్టాఫ్‌కు మెరుగైన జీతాలు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ మిండాల నాగయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ గఫార్, ఎంపీటీసీలు గుంటు అజయ్, బండారు రాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారికి ఉత్తమ గాయని అవార్డు

కురిచేడు: గ్రామానికి చెందిన ముక్తిపూడి పాల్‌కిరణ్ సదాకు స్టేట్‌బెస్ట్ లిటిల్ డివోషనల్ సింగర్ అవార్డును నెల్లూరు కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఉషాకిరణ్‌రాయి అందజేశారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు ఐఈఆర్‌ఎఫ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అందజేశారు. మహిళలు రెట్టింపు ఉత్సాహంతో తమ పనిలో ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగాలని కోరారు. హ్యూమన్‌రైట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జోసెఫ్, డాక్టర్ సామ్రాట్, డాక్టర్ శేఖర్, యం. కిరణ్‌బాబు పాల్గొన్నారు.